www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 8 మార్చి 2024

గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

వల్లూరు, వడ్లమూరు, కాలేరు,గ్రామాల్లో మండపేట రూరల్ సి ఐ శ్రీధర్, అంగర ఎస్ఐ ఎండి వదిలి ఆధ్వర్యంలో పోలీస్ కవాతు గురువారం నిర్వహించారు. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో గ్రామాల్లోని మెయిన్ రోడ్లల్లో సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్(సిఐఎస్ఎఫ్), స్థానిక పోలీసులతో కలిసి కవాతు జరిపారు. వారు మాట్లాడుతూ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో సజావుగా జరగాలని, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నిర్వహణకు ఆటంకం కలిగించేవారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వల్లూరులో కవాతునిర్వహిస్తున్న పోలీసులు

మహిళల సమగ్ర అభివృద్ధికి చేయూత

- కలెక్టర్ హిమాన్షు శుక్లా
- వైయస్ఆర్ చేయూత నాలుగో విడత నిధుల విడుదల
- 89,619 మంది మహిళలకు రూ.168.03 కోట్ల మేర లబ్ధి

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా, పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ప్రజాశక్తి-అమలాపురం

మహిళల సమగ్ర అభివృద్ధి, ఆర్థిక సాధికారత, కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనోపాదులను అందించే దిశగా వైఎస్ఆర్ చేయూత పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. గురువారం వైఎస్ఆర్ చేయూత చివరి విడత (4వ విడత) ఆర్థిక సాయాన్ని అనకాపల్లి జిల్లా కసింకోట మండలం పిసినిగాడ బహిరంగ సభలో బటన్ నొక్కి నేరుగా ఆకౌంట్లలో సిఎం జగన్ వైఎస్ఆర్ చేయూత కింద సాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్న ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ మహిళలకు ఏటా రూ.18,750 చొప్పున నాలుగేళ్లలో మొత్తం రూ.75 వేలు ఆర్థిక సహాయాన్ని వైఎస్ఆర్ చేయూత పథకం ద్వారా పూర్తిస్థాయిలో అందించడం జరిగిందని ఈ నిధులతో లక్షల వర్గాల మహిళలు సుస్థిర జీవనోపాదులు పొందడమే లక్ష్యంగా చేయూత అమలవుతుందన్నారు. ఆదేవిధంగా మహిళలు చిన్న వ్యాపారాలు, ఇతర అవసరాల లకు, ఉపాధి కార్యక్రమాలకు వినియోగించు కుంటూ తమ కాళ్ల మీద తమ నిలబడి కుటుంబ స్థాయిలో మెరుగైన జీవనో పాదులు పొంది ఆర్థిక ఆసరాగా నిలుస్తున్నారన్నారు. ప్రతి మండలానికి ఒక వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ద్వారా తక్కువ ధరకే నాణ్యమైన సరుకులు అందిస్తున్నారన్నారు.. కొంత మంది కిరాణా షాపులు బట్టల షాపులు గొర్రెలు, మేకలు, ఆవులు, గేదెలు, యూనిట్లు చిన్న మధ్య తరహా వ్యాపారాలు నడుపు కుంటూ ఆర్థిక అక్కచెల్లె మ్మల జీవితాల్లో కొత్త వెలుగులు నింపు కుంటున్నారన్నారు. ఈ నిధులతో మూడేళ్లలో అనేక కుటుంబాలు వ్యా పారాల బాటపట్టాయన్నారు. శాశ్వత సుస్థిర జీవనోపాధికి ఊతంగా చేయూత పథకం నిలిచిందన్నారు. ప్రభుత్వ లబ్ధికి తోడు ప్రముఖ వ్యాపార సంస్థల ద్వారా అదనపు తోడ్పాటును ప్రభుత్వం అందిస్తోందన్నారు.ఆర్థిక స్వాతంత్ర్యం పెంపొదించుకునే విధంగా చేయూత కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఆర్థిక లావాదేవీలపై జాతీయ సంస్థలతో శిక్షణ ఇప్పించడం మార్కెటింగ్ సౌలభ్యం కల్పించడం జరుగుతోందన్నారు. మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసి, వివిధ పథకాలు అమలు చేస్తూ వారికి ఆర్థిక ప్రయోజనం కల్పిస్తోం దన్నారు గతంలో మాదిరి కాకుండా బ్యాంకులు కూడా ఉదారంగా రుణాలు ఇస్తున్నాయని. దీంతో మహి ళలు వివిధ వ్యాపారాలు, వృత్తుల్లో విశేషంగా నేటి పోటీ ప్రపంచంలో రాణిస్తున్నారన్నారు. కోనసీమ జిల్లావ్యాప్తంగా నాలుగో విడతలో 89,619 మంది లబ్ధిదార మహిళలకు రూ.168.03 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు.

ఈ కార్యక్రమంలో శాసనమం డలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్, పి.గన్నవరం శాసనసభ్యులు కొండేటి చిట్టిబాబు, డిఆర్‌డిఎ పీడీ వి.శివశం కర్ ప్రసాద్, హితకారిణి సమాజం ఛైర్మన్ కాశీ బాలముని కుమారి, ఎల్డిఎం కె.శ్యాంబాబు, ఎపి డిఎం.జిలాని, వక్ఫ్ బోర్డ్ ఛైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ లబ్ధిదార మహిళలు పాల్గొన్నారు.

మహిళా పోలీస్‌పై చర్యలకు డిమాండ్

- అంగన్‌వాడీల ధర్నా
- వినతిపత్రం అందజేత

ఆర్‌డిఒ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-రామచంద్రపురం

మండలంలోని వెల్ల అంగన్‌వాడీ వర్కర్‌పై మహిళాపోలీస్ వేధింపుల ఆపాలని ఆమెపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అంగన్‌వాడీ వర్కర్లు రామచంద్రపురం ఆర్‌డిఒ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ధర్నా ని ఉద్దేశించి అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణవేణి, జిల్లా కార్యదర్శి దుర్గమ్మ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వీరలక్ష్మి, సిఐటియు జిల్లా కార్యదర్శి నూకల బలరాం మాట్లాడుతూ రామచంద్రపురం మండలం వెల్లగ్రామంలో కోడ్ నెంబర్ 195 లో అంగన్‌వాడీ వర్కర్ గా పనిచేస్తున్న వి.అమ్మాజీని కొంతకాలంగా మహిళా పోలీస్ పి. ఉమామహేశ్వరి వేధింపులకు గురిచేస్తోంది అని ఈ విషయమై గతంలో అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా ఎంపిడిఒ సమక్షంలో జాయింట్ మీటింగ్ పెట్టినా ఆమె వైఖరిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. గురువారం ఉదయం మహిళా పోలీస్ ఉమామహేశ్వరి అంగన్‌వాడీ సెంటర్ విజిట్ నిమిత్తం వెళ్లి అంగన్‌వాడీ వర్కర్‌ని కులం పేరుతో దూషించడమే కాకుండా దుర్భాషలాడుతూ ఆమె పై దాడి చేసిందన్నారు. దీంతో అంగన్ వాడీ వర్కర్ అమ్మాజీ సహా కోల్పోయిందన్నారు. తోటి అంగన్‌వాడీ వర్కర్స్ ఆమెను రామచంద్రపురం ఆస్పత్రిలో చేర్పించా రని వివరించారు. అధికారులు మహిళా పోలీస్ పై చర్యలు తీసుకోవాలని, కులం పేరుతో దూషించి నందుకు సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు పునరా వృతం కాకుండా చర్యలు తీసుకోవాలని నినా దాలు చేశారు. అనంతరం ఆర్‌డిఒ కార్యా లయంలో వినతిపత్రం అందజేశారు.

పరిశుభ్రమైన తాగునీరు అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి -ఆలమూరు

పరిశుభ్రమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పని చేయాలని అగ్రికల్చర్ ఎడిఎ కె.నాగేశ్వరరావు, తహశీల్దార్ డివియస్.అనిల్ కుమార్, ఎంపిడిఒ ఎ.మేరీ రోజ్, ఇఒపిఆర్‌డి రాజ్ కుమార్ పంచాయతీ అధికారులతో అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశా మేరకు వారి ఆధ్వర్యంలో మండలంలోని 18 గ్రామ పరిధిలో గల 26 మంచినీటి ట్యాంకులను శుభ్రపరిచే ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహించారు. ముందుగా పంచాయితీలను సందర్శించి ట్యాంకులను శుభ్రపరచి క్లోరినేషన్ ప్రక్రియను పూర్తి చేశారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకుని15 రోజులకు ఒకసారి ట్యాంకులను శుభ్రపరుస్తూ ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలన్నారు.

వాటర్ ట్యాంక్ పరిశీలిస్తున్న తహశీల్దార్ తదితరులు

ఛాంబర్ ఆఫ్ కామర్స్ సేవలు మరువలేనివి : ఎంఎల్ఎ రాపాక

ప్రజాశక్తి-రాజోలు

రాజోలు చాంబర్ ఆఫ్ కామర్స్ చేస్తున్న సేవలు మరువలేనివని, కోవిడ్ సమయంలో వారు చేసిన కృషి అభినందనీయమని రాజోలు ఎంఎల్ఏ రాపాక వరప్రసాదరావు అన్నారు. గురువారం రాజోలులో నూతనంగా నిర్మించిన రాజోలు చాంబర్ ఆఫ్ కామర్స్ భవనాన్ని ఎంఎల్ఏ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యాపార రంగానికి చేయూతనిచ్చే విధంగా అనేక చర్యలు తీసుకున్నారని అన్నారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీను మాట్లాడుతూ ఎంఎల్ఏ రాపాక వరప్రసాద్ రావు సహకారంతో చాంబర్ కు నూతన భవనం కల నెరవేరిందని అన్నారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా కమ్యూనిటీ భవనం అద్దె ధర ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో చాంబర్ కార్యదర్శి దార్ల బాపూజీ, కోశాధికారి కాట్న రాజు, మాజీ గొల్లపల్లి సూర్యారావు, జెడ్‌పిటిసి సభ్యురాలు గుబ్బల రోజా రమణి, నాయకులు దార్ల పెదబాబు, సూరిశెట్టి శ్రీను,మావూరి నాగబాబు, పామర్తి రమణ, చెల్లుబోయిన రాంబాబు, నక్కా రామారావు, చెల్లింగి ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రాపాక వరప్రసాదరావు

12న జాబ్ మేళా

ప్రజాశక్తి అమలాపురం

ప్రముఖ ప్రవేట్ కంపెనీలో పనిచేయుటకు గాను ఈ నెల 12 వ తేదీన ఉదయం 10:30 గంటల నుంచి ఉపాధి కార్యాలయం అమలాపురం నందు జాబ్ మేళా నిర్వహిస్తామని జిల్లా ఉపాధి అధికారి ఇ.వసంతలక్ష్మి గురువారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల పురుషులు మహిళలు తమ సర్టిఫికెట్స్, బయోడేటా జిరాక్స్ కాపీలతో ఉపాధి కార్యాలయం అమలాపురం నందు హాజరు కావలసినది జిల్లా ఉపాధి అధికారిణి వసంతలక్ష్మి తెలియజేశారు. వివరాలకు కొరకు 81218 38392 నెంబర్ సంప్రదించగలరు.

ప్రదానోత్సవసభలో పాల్గొన్న విద్యార్థులు, గైడ్ టీచర్

పాలగుమ్మి జెడ్‌పి పాఠశాల విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

ఇఎండిపి(వ్యవస్థాపక మనస్తత్వ అభివద్ధి కార్యక్రమం)లో భాగంగా పాలగుమ్మి జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులు తయారు చేసిన కోనసీమ టూర్స్ యాప్ రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈనెల 6న విజయవాడ లో జరిగిన ఎపి ఇఎండిపి రాష్ట్రస్థాయి ఎక్స్పోలో అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ శిక్షణ కోసం ఆ యాప్ ఎంపిక చేయబడిందని పాఠశాల హెచ్ఎం గుంట్రు వెంకటేశ్వరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో జరిగిన బహుమతి ప్రదానోత్సవ సభలో ఎస్.సురేష్ కుమార్(ఐఎఎస్) ప్రిన్సిపల్ సెక్రెటరీ, కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, బి.శ్రీనివాసరావు(ఐఎఎస్), స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష, ప్రతాప్ రెడ్డి(ఎస్‌సిఇఆర్‌టి) డైరెక్టర్, తులసి పద్మావతి (ఎస్‌సిఇఆర్‌టి) చేతుల మీదుగా ప్రాజెక్ట్ తయారు చేసిన విద్యార్థులు, గైడ్ టీచర్ అవార్డును, సర్టిఫికెట్స్ ను అందుకున్నారు. ఈ ప్రాజెక్టును తయారు చేసిన విద్యార్థులు కె. జయేంద్ర 9వ తరగతి, సిహెచ్ లోకేష్ 9వ తరగతి, పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని ఎబి.చంద్రావతిలను హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు.

కార్టూ'నిజం'



ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

కలెక్టరేట్‌లో సెకండ్ ఎడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి వి.నరేష్ కు సన్మానం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో మహిళా దినోత్సవాని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురిని సన్మానించారు.

అమలాపురం ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా స్థాయిలో గురువారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో సెకండ్ ఎడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి వి. నరేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహి ళా మూర్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఎం.ఝాన్సీ రాణి తదితరులు మాట్లాడారు విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన పలువురు మహిళా అధికారులకు ప్రశంసా పత్రం మెమెంటో తో సత్కరించారు ఈ కార్యక్రమంలో వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ సిడిపిఓలు మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మహిళా సాధికారితే మానవ సాధికారిత అన్న ఐక్య రాజ్య సమితి నినాదాన్ని అంతా అంతా గౌరవిస్తూ మహిళలను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. అంబాజీపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ముందస్తు మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇఒపిఆర్‌డిగా, ప్రస్తుత ఎన్నికల సమయంలో కీలకమైన ఇంచార్జ్ ఎంపిడిఒగా ఓర్పు, సహనంతో విధులు నిర్వహిస్తున్న బి.మమతకు శాలువా కప్పి ఎంపిపి ఆధ్వర్యంలో మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో ఎపిఒ బి.చంద్రమోహన్, జూనియర్ అసిస్టెంట్ జిఎస్.ఆదిత్య వర్మ,సిబ్బంది ఎమ్.మౌనిక, ఎస్.నాగలక్ష్మి,జి.సాయికష్ణ, ఎమ్. బాలామణి తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** ఐసిడిఎస్ కార్యాలయం వద్ద మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రమ స్వచ్ఛంద సంస్థ కోఆర్డినేటర్ ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎ.గజలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం అంగన్‌వ్వాడీ టీచర్లను సన్మానించారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. సభకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికెవి శ్రీనివాస్ అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సి. హెచ్.శ్రీదేవి, టి.పద్మ, కె.శాంతకుమారి హాజరై మాట్లాడారు అనంతరం కళాశాల మహిళ విభాగ అధిపతి సుధారాణి పర్యవేక్షణలో వివిధ పోటీలకు సంబంధించిన విజేతలకు బహుమతి ప్రధానోత్సవం జరిపారు. ఈ కార్యక్రమాన్ని కాలేజీ మహిళా సాధికారత విభాగం సభ్యులు కృష్ణవేణి, విద్యార్థినిలు పాల్గొన్నారు.



అంబాజీపేట మండలపరిషత్ కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపిడిఒ మమతను సన్మానిస్తున్న ఎంపిపి తదితరులు



విద్యార్థులతో మోడరన్ కళాశా ప్రిన్సిపల్

జెఇఇ మెయిన్స్‌లో 'మోడరన్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రామచంద్రపురం

జెఈఈ మెయిన్స్ (బిఆర్క్) పరీక్ష ఫలితాలు గురువారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో మోడరన్ జూనియర్ కాలేజీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటేజ్ సాధించి జాతీయ సాయి ప్రతిభ కనబరిచారని మోడరన్ విద్యాసంస్థల అధినేత లయన్ జివి.రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు కె.సుహర్షిత్ 99.49, ఎన్. సంతోష్ 97.54 పర్సంటైల్ సాధించి బి.ఆర్క్ లో జాతీయ స్థాయి విజేతలుగా నిలవడం తమకు గొప్ప స్ఫూర్తిదాయక విజయం అని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్.రాజేష్ ఇంటర్మీడియట్ వైస్ ప్రిన్సిపల్ పిఎస్.ప్రకాష్, అకడమిక్ అడ్వయిజర్ సిహెచ్.శ్రీనివాస్, జెఇఇ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

'చలో అమరావతి' విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-కొత్తపేట

అమరావతిలో ఈ నెల 9న జరగబోయే మహా గర్జనను విజయవంతం చేయాలని వికలాంగుల జెఎసి ఛైర్మన్ పెనుమాల నాగరాజు వికలాంగులను కోరారు. జిల్లా వికలాంగుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు నాగరాజు మాట్లాడుతూ వికలాంగులకు నెలకు రూ, 6000 పింఛన్ సదుపాయం కల్పించాలని తదితర డిమాండ్లు నెరవేర్చుకునేందుకు ఈ గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి కొప్పాడి నాగరాజు, ఉపాధ్యక్షులు పచ్చిబాల శ్రీను, కోశాధికారి కొసనా సుబ్రహ్మణ్యం, జనపల్లి సంపత్ కుమార్, నిమ్మకాయల సురేష్, ఘంటా గోవింద్, నల్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

62 మందికి ఇళ్ల పట్టాలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా చిన కొత్త లంక గ్రామంలో అర్హులైన 62 మందికి రిజిస్టర్డ్ ఇళ్ల పట్టాలు అందించామని గ్రామ సర్పంచ్ పొత్తూరి ఉమా రాణి అన్నారు. చిన కొత్త లంక గ్రామానికి చెందిన లబ్ధిదారులకు గురువారం సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పట్టాలు అందించారు. కార్యదర్శి, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నంలంక హైస్కూల్లో ఫేర్‌వెల్ డే

ఉత్తమ ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి,-మామిడికుదురు

విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ తో ప్రణాళిక బద్ధంగా చదివితే ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చని ప్రధానోపాధ్యాయులు కె హరనాథ్ అన్నారు పెదపట్నంలంక హైస్కూల్ నందు 10వ తరగతి విద్యార్థులు ఫేర్‌వెల్ కార్యక్రమంలో కేక్ కట్ చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. చదువులు నేర్పిన గురువులతో సహపంక్తి భోజనం చేశారు సహా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాలతో ఉన్నతంగా రాణించాలని ఆకాంసించారు.

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

ప్రజాశక్తి-అమలాపురం(అల్లవరం)

గోడి గ్రామం ఇందిరా నగర్ కాలనీ చెందిన మందపాటి రమేష్‌కు సిఎం రిలీఫ్ ఫండ్ రూ.లక్ష చెక్కును ఎంఎల్‌సి, ఎపి శాసనసభ ఎస్‌సి సంక్షేమ, అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ తన కార్యాలయంలో గురువారం అందజేశారు. మందపాటి రమేష్‌కు హిప్ జాయింట్ ఆపరేషన్ చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాడని తెలుసుకుని ఎంఎల్‌సి ఇజ్రాయిల్ సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.లక్ష చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి ఇజ్రాయిల్‌కు రమేష్ కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేవు శ్రీనివాస్, మాకే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎంఎల్‌సి ఇజ్రాయిల్

ఎన్నికల నిర్వహణపై శిక్షణ

ప్రజాశక్తి-అయినవిల్లి

సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి మండలములో ప్రిసైడింగ్ అధికారులుగా నియామకం పొందిన ఉపాధ్యాయులకు ఎన్నికల నిర్వహణపై శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి పి.గన్నవరం రిటర్నింగ్ అధికారి ఎ.శ్రీరామచంద్రమూర్తి హాజరై ఎన్నికల విధులు నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. అయినవిల్లి తహశీల్దారు ప్రమద్వర మాట్లాడుతూ ఎన్నికలబూత్ లో అధికారుల విధులను వివరించారు. మాస్టర్ ట్రయినీలు జి.సాయిశ్రీనివాస్ తదితరులు పలు అంశాలను వివరించారు. అనంతరం ఎన్నికల నిర్వహణ డెమో చేయించారు. కార్యక్రమంలో డిటి, విఆర్‌ఒలు పాల్గొన్నారు.

శిక్షణలోపాల్గొన్న ఉపాధ్యాయులు

పలు గ్రామాల్లో గడప..గడపకూ వైసిసి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో గడప..గడపకూ వైసిపి కార్యక్రమాన్ని మండల స్థాయి నాయకులు గురువారం నిర్వహించారు. కాట్రేనికోన, పల్లంకూరు గ్రామపంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఆయా సర్పంచ్లు ఆధ్వర్యంలో గడప..గడపకూ తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచులు గంటి వెంకట సుధాకర్, నాతి అలివేణి సత్యనారాయణ, మండల కన్వీనర్ నల్ల నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షకు 55 మంది గైర్హాజరు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ఇంటర్ ద్వితీయ సంవత్సరం మాథ్స్, బోటనీ, సివిక్స్ పరీక్షకు 55 మంది గైర్హాజరయ్యారని పరీక్షల కస్టోడియన్ అధికారి డి. విజయ కుమార్ గురువారం తెలిపారు. మండలంలోని మూడు పరీక్షా కేంద్రాలైన డా.ఎంజిఆర్ కళాశాల్లో 310 మందికి 285 మంది హాజరు కాగా 25 మంది, తార కళాశాల్లో 209 మందికి 194 మంది హాజరు కాగా 15 మంది, గురుకుల పాఠశాలలో 261మందికి గాను 246 మంది హాజరు కాగా 15 మంది గైర్హాజరయ్యారు. వెరసి 55 మంది గైర్హజరయ్యారని తెలిపారు.

బండారులంక పిఎసిఎస్ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రైతులకు భరోసా కల్పిస్తూ అభివద్ధి పథంలో దూసుకుపోతున్న బండారులంక వ్యవసాయ పరపతి సంఘాన్ని మరింతగా అభివద్ధికి కృషి చేస్తున్నట్లు రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ అన్నారు. గురువారం బండారులంకలో గ్రామ పిఎసిఎస్ మాజీ అధ్యక్షుడు కండిబోయిన వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పిఎసిఎస్ నూతన ఛైర్మెన్ గా ఎన్నికైన వాసంశెట్టి సత్యనారాయణకు జరిగిన అభినందన సభలో మంత్రి పినిపే విశ్వరూప్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్లో 8 అంశాలకు ఆమోదం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ అత్యవసర సమావేశం మున్సిపల్ ఛైర్పర్సన్ పతివాడ నూక దుర్గారాణి అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అభివృద్ధి కోసం అజెండాలో పొందుపరిచిన ఎనిమిది అంశాలు సిసి రోడ్లు, కల్వర్టులు, డ్రైన్ల నిర్మాణ పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. స్థానిక 13,12,1, 8,10,15 వార్డుల్లోని ఇందిరా గాంధీ బైపాస్ రోడ్డు, సుధా తిరుమల అపార్ట్మెంట్, బాల త్రిపుర సుందరి స్కూల్, వీరభద్రపురం, గొల్లపుంత కాలనీ ప్రాంతాల్లో రోడ్లు, డ్రయిన్ల నిర్మాణంతో పాటు స్థానిక ఆరో వార్డులోని డాక్టర్ వైఎస్ఆర్ మెమోరియల్ మున్సిపల్ పార్కులో వాకింగ్ ట్రాక్, వాటర్ పైప్లైన్, లైటింగ్ పెయింటింగ్ తదితర పనులకు మున్సిపల్, 15 ఆర్థిక సంఘం, నిధులు వెచ్చించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

సమావేశానికి అటు ఎంఎల్‌సి ఇటు ఎంఎల్ఎ రాకపోవడంతో చర్చ లేకుండానే సాదాసీదాగా సమావేశం ముగిసింది. అయితే తమ వార్డులో చెత్త సమస్య అధికంగా ఉందని కౌన్సిలర్ సుబ్బారావు చౌదరి కౌన్సిల్ ముందుకు సమస్యను తీసుకువచ్చారు. ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకునే వారు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని శానిటరీ అధికారులను ఛైర్పర్సన్ రాణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు, మున్సిపల్ కమిషనర్ బి. రాము, అధికారులు పాల్గొన్నారు.

తాళ్ల పాలెం నుంచి బిసివై అభ్యర్థి 'బర్ల' ప్రచారం

ప్రజాశక్తి-రామచంద్రపురం

భారత చైతన్య యువజన పార్టీ (బిసివై)తరపున పోటీ చేస్తున్న బర్ల శ్రీనివాస్ రామచంద్రపురం మండలం తాళ్లపాలెం నుండి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బర్ల శ్రీనివాస్ యాదవ్అభిమానులతో కలసి తమ పార్టీ మేనిఫెస్టోకరపత్రాలను ఇంటింటికీ తిరుగుతూ పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామ పెద్దలను కలిసి చెరుకు రైతు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. తాళ్లపాలెం గ్రామానికి చెందిన రైలు గట్టు, కంచి పేట, రాజీవ్ గహకల్ప గహ సముదాయాలు వద్ద సమస్యలుఉన్నాయని వాటిని తను సహాయ సహకారాలతో పరిష్కరిస్తానని బర్ల శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట అభిమానులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌కు పరామర్శ

ప్రజాశక్తి-మండపేట

పతి వియోగంతో బాధ పడుతున్న పట్టణంలోని 20, 8వ వార్డుల సచివాలయ కన్వీనర్ పేరూరి మాధవిని పలువురు ఆమె స్వగ్రామం ఏలూరు జిల్లా గణపవరం గ్రామంలో గురువారం పరామర్శించారు. బాధిత కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శలో ఎఎంసి డైరెక్టర్ షేక్ మస్తాన్, గుమ్మలేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ట్రాన్స్ ఫార్మర్‌లో రాగివైరు చోరీ

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని చిట్యాల గ్రామంలో గుర్తు తెలియని దుండగులు ట్రాన్స్ ఫార్మర్ పగులగొట్టి అందులోని రాగివైరును కాజేశారు. చిట్యాల గ్రామానికి చెందిన గద్దే శ్రీనివాసరావు, యుగంధర్‌లకు చెందిన పొలంలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగులు పగుల గొట్టి రాగివైరును దొంగిలించుకుపోయారు. గురువారం పొలానికి వెళ్లిన రైతులు దీన్ని గుర్తించి పోలీసులకు ఫిర్యాదుచేశారు. ట్రాన్స్ ఫార్మర్ విలువ రూ.90 వేలు ఉంటుందన్నారు. కొంత కాలంగా చిట్యాల, పెద్దాపురం గ్రామాల పొలాల్లో మోటార్ వైర్లుదొంగిలించినట్లు రైతులు పేర్కొన్నారు.

అదృశ్యమైన వ్యక్తి మృతి

ప్రజాశక్తి -ఆత్రేయపురం

వెలిచేరులో ఇటీవల అదృశ్యమైన వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండలంలోని వెలిచేరు గ్రామానికి చెందిన చిట్టిమేను శ్రీనివాస్ ఈ నెల 4న ఉదయం వెలిచేరు కాలువ రేవుకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు వెళ్లాడు. అప్పటి నుంచి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యులు కాలువ గట్టు వద్ద ఉన్న చెప్పులను గుర్తించారు. ప్రమాదవశాత్తు కాలువలో మునిగిపోయి ఉంటాడని భావించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అదృశ్యమైనట్టు కేసు నమోదు చేశారు. గురువారం ఆత్రేయపురం వద్ద కాలువలో మృతదేహం లభ్యమైంది. భౌతికకాయం శ్రీనివాస్‌దిగా కుటుంబ సభ్యులు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ తెలిపారు

స్వీట్‌స్టాల్స్‌లో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి- కడియం

మండలంలోని దుళ్ల గ్రామంలో నాలుగు స్వీట్ స్టాల్స్‌పై విజిలెన్స్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దత్తసాయి స్వీట్ స్టాల్, సిరి వైభవ స్వీట్స్ అండ్ డైరీ, శ్రీ వెంకటసాయి స్వీట్ స్టాల్, శ్రీ లక్ష్మీ స్వీట్ స్టాల్ యజమానులు ఫుడ్ సేఫ్టీ డిపార్ట్‌మెంట్ నుంచి ఎలాంటి అనుమతులు పొందలేదని, వారికి నోటీసులు జారీ చేశామని రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి కెఎస్ఎస్‌వి.సుబ్బారెడ్డి తెలిపారు. కిచెన్‌లో శుభ్రతను మెరుగుపరచాలని ఆదేశించారు. ఒక స్వీట్ స్టాల్‌లో అనుమతిలేని తూకపు యంత్రాన్ని ఉపయోగించడంతో లీగల్ మెట్రాలజీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ తనిఖీల్లో ముత్యాలు నాయుడు, నాగ వెంకటరాజు, భార్గవ మహేష్, ఫుడ్ సేఫ్టీ, లీగల్ మెట్రాలజీ అధికారులు పాల్గొన్నారు .

కోడిపందేలు నిర్వహిస్తున్న ఏడుగురి అరెస్ట్

ప్రజాశక్తి-నల్లజర్ల

నల్లజర్ల మండలం సింగరాజుపాలెంలో కోడిపందేలు నిర్వహిస్తున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.3,100 నగదును స్వాధీనం చేసుకున్నారు. గురువారం గ్రామంలో ఓ వ్యక్తి దినకార్యం జరిగింది. చనిపోయిన వ్యక్తికి కోళ్ల పెంపకంపై మక్కువ ఎక్కువ. ఈ నేపథ్యంలో ఆయన ఆత్మ శాంతి కోసం కొంత మంది గ్రామస్తులు కోడిపందేలు నిర్వహించారు. సమచారం అందుకున్న పోలీసులు దాడి చేసి ఏడుగురిని అరెస్టు చేసి కేసులు నమోదు చేశారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

అనుమానాస్పదస్థితిలో వద్ధుడు మతి చెందిన ఘటన గురువారం జరిగింది. గోపాలపురం మండలం వేళ్లచింతలగూడెం గ్రామానికి చెందిన పెర్నాడ కృష్ణారావు(60) గోపాలపురం వచ్చి మద్యాహ్నం నడుచుకుంటూ ఇంటికి బయలుదేరాడు. వేళ్లచింతలగూడెం శివారుకు వచ్చేసరికి విగతజీవిగా పడిఉన్నాడు. వడదెబ్బతో మృతి చెందినట్టు అనుమానిస్తున్నారు.

బోడసకుర్రును దత్తత తీసుకోవాలని వినతి

ప్రజాశక్తి- అమలాపురం(అల్లవరం)

మండలంలోని బోడసకుర్రు గ్రామాన్ని దత్తత గ్రామంగా ప్రకటించాలని గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి అధ్వర్యంలో గ్రామప్రజలు ఒఎన్‌జిసి టెర్మినల్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం పన్నెండు ప్రధాన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఒఎన్‌జిసి అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రామపంచాయతీ పరిధిలో దేవర్లంక ఏరియా నందు నిక్షేపాలను వెలికితీస్తూ ఒఎన్‌జిసి మరియు గెయిల్ సంస్థలు వారి యొక్క కార్యకలాపాలు నిర్వహించుకుంటూ గ్రామం నుంచి రూ.కోట్ల వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ గ్రామానికి మరియు ప్రజలకు అవసరమైన కనీస సౌక ర్యాలు అయిన విద్యా, వైద్యం, తాగునీరు ఏర్పాటు, రోడ్లు , డ్రైన్స్ , వీధి దీపాములు వంటి సదు పాయాలను కూడా అందించడం లేదన్నారు. కార్యక్రమంలో చింతా శ్రీనివాస్, అడపా వెంకటేశ్వరరావు, రొక్కాల నాగేశ్వరరావు, అరవా చంటి, చింతా రంగ ప్రసాద్, ముత్యాల బాబీ, అయిల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రైలు వంతెన నివాసితుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం 6వ వార్డు శీలం వారిసావరం రైల్వే వంతెన వద్ద నివాసితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లి సూర్యప్రకాష్ హామీ ఇచ్చారు. 'గడప..గడపకూమన ప్రభుత్వం' లో భాగంగా ఆయన గురువారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు . ఈ సందర్భంగా ఆయన స్థానిక వార్డు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పట్టణ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి , వైస్ చైర్పర్సన్ కొలమూరి శివాజీ, పట్టణ కన్వీనర్ గాదంశెట్టి శ్రీధర్, మరో వైస్ చైర్ పర్సన్ చింతపల్లి నాగేశ్వరావు, వివిధ వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన ఉండాలి

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

ప్రజాశక్తి-అమలాపురం

పార్లమెంటు, అసెంబ్లీ, సార్వత్రిక ఎన్నికలలో పోటీలో పాల్గొనే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు నామినేషన్ దాఖలు ఎన్నికల ప్రవర్తన నియమావళి తదితర అంశాలలో సంపూర్ణమైన అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి హిమాన్ను శుక్లా స్పష్టం చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ వారి ఛాంబర్ నందు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ లు ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, పార్లమెంట్ అసెంబ్లీ సార్వత్రిక ఎన్నికలలో అనుసరించాల్సిన విధి విధానాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతిని ధులకు పలు సూచనలు చేశారు.ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చిన రోజు నుంచి రిట ర్నింగ్ అధికారి ఫారం- 1 నోటీసు ప్రచురణ చేయడం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ తేదీ నుం చి రిటర్నింగ్ అధికారి సూచించిన ప్రదేశంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ పత్రాలు స్వీకరి స్తారన్నారు. సెలవు దినాల్లో నామినేషన్ పత్రాలు స్వీకరించబడవన్నారు.అభ్యర్థుల నామినేషన్లు వేయుటకు గరిష్టంగా మూడు వాహనాలు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల దూరము పరిధిలోకి రావడానికి అనుమతించబడునని ఆయన స్పష్టం చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాల యానికి అభ్యర్థితో కలిపి 5 గురు వ్యక్తు లను నామినేషన్ వేసే సమయములో అనుమతించబడునన్నారు.నామినేషన్ పత్రాలు దాఖలు చేసిన వెంటనే అభ్యర్థి ప్రమాణం చేయాల్సి ఉంటుందన్నారు. ఏదైనా కారణం చేత ప్రమాణము చేయలేకపోతే నామినేషనుల స్క్రూటినీ తేదీకి ముందు రోజులోగా చేయవలెనని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు..అభ్యర్థి నామినేషనుతో పాటుగా అఫిడవిట్ ఫార్మ్ 26ను సమర్పించవలెన్ననారు ఒకవేళ సమర్పించలేకపోతే నామినేషన్ పత్రాల గడువు చివరి తేదీ 3 గంటల లోగా సమర్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఫామ్ ఎ, బి లు నామినేషనులు సమర్పించు చివరి తేదీ మధ్యాహ్నం 3 గంటల్లోగా సమర్పించాలన్నారు. గుర్తింపు పొందిన జాతీయ పార్టీల అభ్యర్థులకు నామినేషన్ ఫారములో ఒక ప్రతిపాదన సంతకం సరిపోతుందని ప్రతిపాదించిన వ్యక్తిఅదే నియో జకవర్గంలో ఓటర్ గా నమోదయి ఉండాలని ఆయన స్పష్టం చేశారు రిజిస్టరు అయిన గుర్తింపులేని రాష్ట్ర పార్టీల అభ్యర్థులు, వేరొక రాష్ట్రంలో గుర్తింపు పొంది ఈ రాష్ట్రంలో గుర్తింపు లేని పార్టీలకు సంబంధించిన అభ్యర్థులు నామినేషను ఫారంలో 10 మందితో ప్రతిపాదనల సంతకాలు ఉండాల న్నారు.ఒక అభ్యర్థి గరిష్టంగా 4 నామి నేషను పత్రాలు ఒకే డిపాజిట్ తో దాఖలు చేయవచ్చున న్నారు. ఎన్నికల వ్యయం, అభ్యర్థులు ఖర్చు అకౌంటింగ్ పోటీలోఉన్న అభ్యర్థులు పాటించాల్సిన అంశాలు గురించి వివరించారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తూ.చా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల ప్రవర్తన నియమావళి పై పూర్తి అవగాహన పెంపొందించుకుని ఉల్లంఘనలకు తావు లేకుండా అభ్యర్థు లు వ్యవహరించాలని ఆయన సూచిం చారు. కార్యక్రమంలో ఎన్నికల సెక్షన్ సూపరింటెండెంట్ టి.వైద్యనాథ్ శర్మ, భారతీయ జనతా పార్టీ తరఫున దూరి రాజేష్ , వైసిపి తరఫున సంసాని నాని, టిడిపి తరఫున మల్లేశ్వర రావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరఫున కుడిపూడి శ్రీనివాస్, బహుజన సమాజ్ పార్టీ తరఫున కాశీ లక్ష్మీ భవాని, ఆమ్ ఆద్మీ పార్టీ తరఫున పి.పవన్ సూర్య, సిపిఎం తరఫున వెంకటేశ్వరరావు ఎన్నికల సెక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా

ఇవిఎంలపై అవగాహన

రామచంద్రపురం రామచంద్రపురం నియోజవర్గ పరిధిలో ఉన్న ఎన్నికల సిబ్బందికి పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ అధికారి సుధా సాగర్ ఆధ్వర్యంలో ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నియోజవర్గంలోని రామచంద్రపురం, కే గంగవరం ,కాజులూరు మండలాల్లో ఎన్నికల సిబ్బందికి ఈ శిక్షణ తరగతులకు హాజరయ్యారు శిక్షణ తరగతులలో రామచంద్రపురం తహశీల్దార్ వెంకటేశ్వరరావు, కె.గంగవరం తహశీల్దార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు ఎన్నికల సిబ్బందికి తగు సూచనలు సలహాలు తెలియజేశారు.

మగటపల్లి లో 'నామన' ఫౌండేషన్ ప్రారంభం

ప్రజాశక్తి -మామిడికుదురు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జెడ్‌పి మాజీ ఛైర్మన్ నామన రాంబాబు భార్య స్వర్గీయ నామన కృష్ణవేణి కుమారుడు డాక్టర్ వినోద్, శృతి దంపతులు సౌజన్యంతో నామన ఫౌండేషన్‌ను గురువారం మగటపల్లిలో ప్రారంభించారు.రాంబాబు కుమారుడు డాక్టర్ వినోద్ యుఎస్ఎలో ఎండి కార్డియాలజిస్ట్ కోడలు డాక్టర్ శతి ఎండిగా పనిచేస్తున్నారు. వారు పుట్టిన మాతభూమి రుణం తీర్చుకోవడానికి పేదలకు విద్య, వైద్య మౌలిక సదుపాయాలు కల్పించడానికి సంకల్పించి ఈ ఫౌండేషన్ను స్థాపించడం జరిగిందన్నారు. గురువారం నామన ఫౌండేషన ద్వారా నామన కృష్ణవేణి జ్ఞాపకార్థం200మంది వికలాంగులకు, వద్దులకు పళ్ళు, నూతన వస్త్రాలను, నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమం లో బొలి సెట్టి నరసింహారావు, జయరామ్ రాంబాబు, నాగయ్య, ఏసుబాబు, తిరుమల శ్రీనివాస్ సీతామహాలక్ష్మి దంపతులు, నామన రాంబాబు, డాక్టర్ వినోద్ శతి దంపతులు, మరియు బొలి సెట్టి, నామన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

బిసి డిక్లరేషన్ టిడిపి నేతల హర్షం

ప్రజాశక్తి-యంత్రాంగం

పెంద్ర రమేష్

మంగళగిరిలో ఈ నెల 5న జరిగిన టిడిపి, జనసేన సంయుక్తంగా నిర్వహించిన జయహో బిసి సభ వేదికగా 10 అంశాలతో బిసి డిక్లరేషన్ ప్రకటించారు.దీనిపై టిడిపి నాయకులు గురువారం హర్షం వ్యక్తంచేశారు.

అయినవిల్లి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కలిసి ప్రకటించిన బిసి డిక్లరేషన్ లో ఎంబిసి కూడా స్థానం కల్పించడంపై అయినవిల్లి మండలానికి చెందిన రాష్ట్ర ఎంబిసి కన్వీనర్ పెంద్ర రమేష్ హార్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మాట్లాడుతూ టిడిపి పార్టీ బిసిలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. బిసి డిక్లరేషన్‌లో ముఖ్యంగా బిసిలకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇచ్చేలా అదికూడా రూ.3 వేలుగా ఉన్న పెన్షన్ ను రూ.4 వేలకు పెంచేలా, ప్రత్యేక రక్షణ చట్టం తదితర అంశాలు ఉన్నాయన్నారు. **మామిడికుదురు** బిసిడిక్లరేషన్ ప్రకటించడంపై టిడిపి బిసి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పి గన్నవరం టిడిపి కార్యాలయంలో గురువారం విలేకరులు సమావేశం నిర్వహించారు. జిల్లా అదికార ప్రతినిధి డివివి.సత్యనారాయణ, మట్టపర్తి రాజేశ్వరరావు లు మాట్లాడారు. కార్యక్రమంలో కొండా జగదీశ్వరరావు, సంసాని పెద్దిరాజు,సెరు శ్రీను,కుడిపూడి బుజ్జి, టిడిపి బిసినాయకులు పాల్గొన్నారు. **అమలాపురం** బసిలకు రక్షణ చట్టం ప్రకటించడమే కాకుండా బిసిలకు వరాల జల్లు ప్రకటించిన టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబుకు, జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ కి అమలాపురం బిసి నాయకులు హదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు . అమలాపురం మెట్ల నివాసంలో గురువారం నిర్వహించిన సమావేశంలో టిడిపి బిసి నాయకులు పాల్గొని ప్రసంగించారు.

కాపులను ఓటు బ్యాంకుగా చూడొద్దు

ప్రజాశక్తి-అయినవిల్లి

కాపులను రానున్న ఎన్నికలలో ఓటు బ్యాంకులుగా చూడవద్దనిరాష్ట్ర కాపునాడు అధ్యక్షులు పురంశెట్టి మంగారావు అన్నారు. ఏ పార్టీకి చెందిన నాయకులైన కాపు సామాజిక వర్గ మనోభావాలను పరిగణలోకి తీసుకుని వారికి అందవలసిన రిజర్వేషన్ సదుపాయాలను కల్పించాలని ఆయన అన్నారు. కాపు నాయకులు చేగొండి హరిరామజోగయ్య,ముద్రగడ పద్మనాభం ల ద్వయం వారి వారసత్వ ప్రయోజనాల కోసం స్వార్థ రాజకీయాలకు తెరతీసారని కాపు ఇతర ఉప కులాలు ప్రజలు వారిని అనుసరించే ప్రశ్నేలేదన్నారు. రాష్ట్ర కాపునాడు కార్యనిర్వాహక అధ్యక్షులు అబ్బిరెడ్డి సురేష్ సభకు అధ్యక్షత వహించారు. సమావేశంలో ముందుగా వంగవీటి మోహన రంగారావు,పిల్లా వెంకటేశ్వరరావు, అబ్బిరెడ్డి రామదాసుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కోనసీమ జిల్లాలో వివిధ నియోజకవర్గాలకు,మండలాలకు చెందిన కాపునాడు కన్వీనర్లకు నియామక పత్రాలు అందజేసి. ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాపునాడు నాయకులు పాల్గొన్నారు.

చంటి, ధర్మరాజ నియామకంపై హర్షం

ప్రజాశక్తి-కాట్రేనికోన

జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం జై కాపునాడు అధ్యక్షునిగా నంద్యాల చంటి , కాపునాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కోటిపల్లి ధర్మరాజు నియమించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కాపునాడు అధ్యక్షులు పుల్లం శెట్టి మంగారావు , అబ్బిరెడ్డి సురేష్ ఉపాధ్యక్షులు గంగుమళ్ళ శీను కాపు పెద్దల సమక్షంలో అమలాపురం వెంకన్న బాబు గుడి వద్ద భారీ బహిరంగ సభ నిర్వహించి వారిరువురికి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. వీరిద్దరి నియమకం పట్ల త్సవటపల్లి నాగు,త్సవటపల్లి శ్రీను , ఉంగరాల అబ్బులు కాపు, బసవా రామ లక్ష్మణ్ , కాయల సూరిబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

మంజీరా ఆసుపత్రిలో ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పుర్కరించుకుని మంజీరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి నిర్వాహకురాలు డాక్టర్ మంజీరా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద గల మంజీరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి లో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు ఉచిత వైద్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ వైద్య పరీక్షల్లో భాగంగా మహిళలకు ఉచితంగా సుగర్, బిపి పరీక్షలతో పాటు స్త్రీ సంబంధిత వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డా.మంజీరా కోరారు.

పారదర్శకంగా సంక్షేమం, అభివృద్ధి అమలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి తదితరులు

గతంలో ఎన్నడూ జరగని విధంగా సంక్షేమం అభివృద్ధి అత్యంత పారదర్శకంగా వివక్షకు తావు లేకుండా సిఎం జగన్ అమలు చేస్తూ ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు, ఇండ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ జరిగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను, విద్య వైద్య పరంగా పలు విప్లవాత్మకమైన సంస్కరణలను తీసుకుని వచ్చి చదువుల ద్వారా పిల్లల తలరాతలు మారుస్తూ నేటి పోటీ ప్రపంచంలో రాణించే దిశగా విద్యావ్యవస్థను రూపొందించారన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడిపూడి సూర్యనారాయణ రావు, వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్, ఎఎంసి చైర్మన్ డి. డోలామణి రుద్ర, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి రామ్ గోపాల్, మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.**అమలాపురం** అర్హులందరికీ ఇళ్ల స్థలాలు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణ శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ తెలియజేశారు. ,అమలాపురం పురపాలక సంఘ కార్యాలయం నందు గురువారం పేదలందరికీ ఇళ్లు ఇళ్ళ పట్టాల రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పేదలకు కేటాయించిన స్థలాలలో రహదారులు,విద్యుత్ సౌకర్యం,తాగు నీటి వంటి అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఎల్‌సి కుడుపూడి సూర్యనారాయణ, అమలాపురం మున్సిపల్ ఛైర్పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి సత్యనారాయణ,, పినిపే శ్రీకాంత్, వైసిపి నేత, పి.గన్నవరం ఎన్నికల అబ్జర్వర్ చెల్లుబోయిన శ్రీనివాస్, వైసిపి జిల్లా బి సి సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వైసిపి స్తూపం ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

సమనస గ్రామపంచాయతీ రంగాపురంలో రాష్ట్ర బిసి కరికాల భక్త కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ళరమేష్ బాబు ఆయన అనుచరుల ఆధ్వర్యంలో వైసిపి స్తూపాన్ని రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్ గురువారం ఆవిష్కరించార ఈ కార్యక్రమంలో పినిపే శ్రీకాంత్, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, తుని అబ్జర్వర్ చెల్లి బోయిన శ్రీనివాస్, మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దంగేటి డోల మణి రుద్ర, మండల కో ఆప్షన్ సభ్యులు మొసలి స్పర్జన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైసిపి విజయానికి సమిష్టి కృషి చేయాలి

ప్రజాశక్తి-మండపేట

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు

రానున్న ఎన్నికల్లో కార్యకర్తలందరూ సమిష్టి కషితో వైసిపిని గలిపించాలని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు పిలుపునిచ్చారు. పట్టణ పరిధిలోని 30 వార్డులకు చెందిన కౌన్సిలర్లు వార్డు ఇన్ చార్జిలు గహసారథలు, వైసీపీ కార్యకర్తల సంయుక్త సమావేశం సూర్యా కన్వెన్షన్ హాలులో గురువారం జరిగింది. టిడిపికి నియోజకవర్గంలో ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. పలు సంక్షేమ కార్యక్రమాలను సిఎం జగన్ గడపగడపకు వాలంటీర్ల ద్వారా అందించారని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో వైసిపి మండపేట నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చల్లా ప్రభాకరరావు, కౌన్సిలర్లు పోతంశెట్టి వరప్రసాద్, చిట్టూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలని డిమాండ్

ప్రజాశక్తి-కొత్తపేట

టిడిపి అసెంబ్లీ టిక్కెట్లలో శెట్టిబలిజలకు సముచిత స్థానం కల్పించాలని టిడిపి శెట్టిబలిజ సామాజిక వర్గ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తపేటలో టిడిపి శెట్టిబలిజ నాయకులు గురువారం సమావేశం నిర్వహించారు. ఇటీవల టిడిపి, జనసేన ప్రకటించిన సీట్లలో కనీసం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఒక్క సీటు కూడా శెట్టిబలిజలకు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు అసెంబ్లీ సీట్లను తమ వర్గీయులకు ఇస్తే అత్యధిక మెజార్టీతో గెలిపించి తమ సత్తా ఏంటో చూపిస్తామని చెప్పారు. అలాగే రామచంద్రపురం నియోజకవర్గంలో టిక్కెట్‌ను రెడ్డి సుబ్రహ్మణ్యం కు కేటాయించాలన్నారు.

10, 11 వార్డుల్లో దాట్ల ప్రచారం

ప్రజాశక్తి-ముమ్మిడివరం

నగర పంచాయతీ పరిధిలోని 10, 11వ వార్డుల్లో గురువారం టిడిపి ఎంఎల్ఎ అభ్యర్థి దాట్ల సుబ్బరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రకటించిన మ్యానిఫెస్టోతో ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరుతుందన్నారు. కార్యక్రమానికి ముందు కొండాలమ్మ తల్లి గుడిలో పూజలు నిర్వహించారు. నగర పంచాయతీ మాజీ కౌన్సిలర్ కుడిపూడి శ్రీనివాసరావు తో పాటు 50 మంది సుబ్బరాజు సమక్షంలో టిడిపిలో చేరారు. కార్యక్రమంలో అమలాపురం పార్లమెంటరీ ఇన్ చార్జ్ గంటి హరీష్ మాధుర్ గుత్తుల సాయి, చెల్లి అశోక్, గొలకోటి దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

శరవేగంతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-కొత్తపేట


శంకుస్థాపనలో పాల్గొన్న ఎంఎల్ఎ జగ్గిరెడ్డి

సంక్షేమ పథకాల అమలతో పాటు అభివృద్ధి పనులు కూడా శరవేగంతో చేస్తున్నామని ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రూ.50 లక్షలతో నిర్మించనున్న కొత్తపాలెం రహదారి పనులకు గురువారం పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపచేశారు. కార్యక్రమంలో ఎంపిపి మార్గం గంగాధర్ రావు, బిళ్లకుర్రు సర్పంచ్ నెల్లి లక్ష్మీపతిరావు, బి.లోకేష్, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసు దళాలు, జిల్లా పోలీసులు సమన్వయంగా పని చేయాలని జిల్లా ఎస్‌పి ఎస్.శ్రీ ధర్ అన్నారు. పేర్కొన్నారు. గురువారం జిల్లాలోని సమస్యాత్మక పోలింగ్ స్టేషన్ లు, సమస్యాత్మక గ్రామాల్లోఅమలాపురం సబ్ డివిజన్ ఉప్పలగుప్తం పోలీసు స్టేషన్ పరిధిలోని చల్లపల్లి గ్రావ ం, ఎస్.యానం గ్రామం ఎన్.కొత్తపల్లి గ్రామాలనందు, కొత్తపేట సబ్ డివిజన్ కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో బోడిపాలెం వంతెన నుంచి వాడపాలెం గ్రామం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వ హించారని ఎస్‌పి తెలిపారు. రామచంద్రాపురం సబ్ డివిజన్ అంగర పోలీసు స్టేషన్ పరిధిలోని వల్లూరు తదితర గ్రామాల్లో స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా, నిర్భయంగా వినియోగించుకొనుటకు ప్రజలకు తాము భరోసా కల్పిస్తున్నామన్నారు. **మామిడికుదురు** పి.గన్నవరంలో గురువారం పోలీసు బలగాలు చేరుకున్నాయి. జిల్లాలోని పోలీసు సబ్ డివిజన్ పరిధిలలోని సమస్యాత్మక స్టేషన్‌లు, గ్రామాల్లో స్థానిక పోలీసులు కేంద్ర బలగాలు సంయుక్తంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాయి.

జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి ఎన్‌వి.రమణ, సిఐ డి. ప్రశాంత్ కుమార్, నియోజకవర్గం ఎస్ఐ లు శివకృష్ణ, సురేష్, చిరంజీవి,రాజేష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక బలగాలు అందుబాటులో ఉంటాయని ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు ప్రజల సహకరించాలని సిఐ వీరబాబు అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల దష్ట్యా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా గురువారం పోలీసులు కావాతు నిర్వహించారు.

అమలాపురం రూరల్ సిఐ వీరబాబు ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ బలగాలు తీర గ్రామాలైన ఎస్.యానాం, ఎన్.కొత్తపల్లి, చల్లపల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. సిఐ వీరబాబు మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు వివాదాలకు ఆస్కారం లేకుండా ప్రశాంతంగా ఎన్నికల నిర్వహించుకోవాలని సిఐ వీరబాబు,ఎస్ఐ,కెఎన్ జోషి కోరారు.

డిజిటల్ అసిస్టెంట్లకు 'ఆధార్ వర్క్ షాప్'

ప్రజాశక్తి-అమలాపురం

గ్రామ వార్డు సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు ఆధార్ నమోదులో చేసిన తప్పిదా లు వల్ల (అపరాధ రుసుం) పెనాల్టీలు ప్రభుత్వంపై పడుతున్న నేపథ్యంలో గ్రామ సచివాలయ శాఖ ఆధార్ వర్క్ షాప్ లు నిర్వహించాలని ఆదేశించిందని గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర్ పేర్కొన్నారు.

గురువారం స్థానిక కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు డిజిటల్ అసిస్టెంట్లకు ఆధార్ వర్క్ షాప్ నిర్వహించి ఆధార్ నమోదులో తప్పులు నమోదు కాకుండా తీసుకోవాల్సిన చర్యలపై పూర్తిగా అవగాహనను ఆధార్ ప్రోగ్రాం మేనేజర్ గిరిధర్ పెంపొందించారు ఈ సందర్భంగా గ్రామ వార్డు సచివాలయ నోడల్ అధికారి కె.భీమేశ్వర్ మాట్లాడు తూ, ఆధార్ నమోదు వివిధ దశలలో సచివాలయ స్థాయిలో నమోదు లో ఉత్పన్నమవుతున్న తప్పులు మూలంగా పెనాల్టీలు సంఖ్య రోజు రోజుకి పెరుగుతోందని, నిజానికి ఈ పెనాల్టీలు డిజిటల్ అసిస్టెంట్లు చెల్లించాల్సి ఉండగా ఈ యొక్క భారం గ్రామ వార్డు సచివాలయ విభాగంపై పడు తోందని ఆయన స్పష్టం చేశారు. ఆధార్ నమోదులో ఉత్పన్నమవు తున్న తప్పులను ఏ విధంగా అధిగమించాలో ప్రోగ్రాం మేనేజర్ స్పష్టమైన అవగాహనను పెంపొం దించారన్నారు. ఆధార్ నమోదు బయోమెట్రిక్ స్వీకరణ, ఆధార్ గ్రీవెన్స్ ఎలా నిర్వహించాలి ఆధార్ సర్వీసులు, విశ్లేషణ, తిరస్కరించిన కేసులపై తీసుకోవాల్సిన చర్యలు, అప్డేట్ పాలసీ మార్గదర్శకాల ప్రకారం కొత్తవారి నమోదు, ఆధార్ వెరిఫికేషన్, రాష్ట్ర పోర్టల్ స్టేటస్ అంశాలపై క్షుణ్ణంగా అవగాహన పెంపొందించి డిజిటల్ అసిస్టెంట్ల సందేహాలను ప్రోగ్రాం మేనేజర్ గిరిధర్ ఈ సందర్భంగా నివత్తి చేశారన్నారు ఆధార్ నమోదులో విపరీతమైన తప్పిదాలు చోటు చేసుకోవడం మూలంగా ప్రతి వారం నిర్వహించే స్పందన కార్యక్రమాలలో ఫిర్యాదుల సంఖ్య పెరిగిపోవడంతో పాటు అదే స్థాయిలో పెనాల్టీలు చెల్లించాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇటీవల జనవరి ఒకటి నుండి ఆధార్ ఎన్రోల్మెంట్ ఫారాలను కూడా ప్రభుత్వం మార్పు చేసిందన్నారు. ఆ ప్రకారం ఆధార్ నమో దు ప్రక్రియ స్పష్టత అవగాహనతో నిర్వహించాలన్నారు.ఇకపై పూర్తి అవగాహనతో ఆధార్ నమోదు ప్రక్రియను ఎటువంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా నిర్వహిస్తూ పెనాల్టీలు భారం పూర్తిగా తగ్గించాలని ఆయన డిజిటల్ అసిస్టెంట్లకు సూచించారు. శిక్షణ ఆన్లైన్లో కాకుండా భౌతికంగా నిర్వహిస్తూ అవగాహన పెంపొందిం చాలని ప్రభుత్వం ఆదేశించడంతో ఈ తరహా వర్క్ షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోఆర్డినేటర్ విఎస్ఎస్.సుందరం జిల్లా కోఆర్డినేటర్ సువిజయ్ డిజిటల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

In the Court of the 7th Additional Junior Civil Judge at Kakinada

I.A. No. 225/2023 in **O.S. No. 988/2023**

Between:
State Bank of India, Sarpavaram Junction Branch, Kakinada, Rep. by its Branch Manager.
...*Petitioner/ Plaintiff*
AND
Kapilavai Ramananda Kumar
...*Respondent/ Defendant*

To:
Kapilavai Ramananda Kumar, S/o. Bala Saraswathy Swami, Hindu, aged 58 years, D.No. 17-24-9, Plot No. 301, Sarada Sadan, Vangaveeti vari Veedhi, Seethampeta, Sriram Nagar, Rajamahendravaram - 533105.

పై నెంబరు దావా మరియు పిటిషన్‌లో ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు I.A. No. 225/2023 నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యపూర్వకగా తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 20-03-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీయొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై దావా మరియు పిటిషను మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

K.V.S.V.LAKSHMOJI RAO
Advocate, Kakinada
Cell: 9866211196

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S. No. 64/2024

Between:
కర్రి వీర వెంకట సాయిరెడ్డి, S/o. ఆదిరెడ్డి, డోర్ నెంబర్: 3-39, కొప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్‌కోడ్ 533342. **-వాది**
మరియు
మందరపు మేరీ ఆన్ డిసౌజా అనే మందరపు రిషిక, W/o. నాగేంద్ర శివ శంకర్‌కుమార్, డోర్ నెంబర్: 2-11-4/7, నాగార్జున అపార్ట్‌మెంట్స్, వెంకట్ నగర్, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, పిన్: 533003. **-ప్రతివాది**

పై నెంబరు దావా గ్రంథమునకు గాను ప్రతివాది హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు సమన్సు/ నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 08-04-2024 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావా/పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
అడ్వకేట్, దుప్పలపూడి
సెల్: 9652736367 (4)

మహారాజశ్రీ అనపర్తి సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

I.A. No. 123/2023 in **O.S. No. 64/2024**

Between:
కర్రి వీర వెంకట సాయిరెడ్డి, S/o. ఆదిరెడ్డి, డోర్ నెంబర్: 3-39, కొప్పవరం గ్రామం, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా, పిన్‌కోడ్ 533342. **-పిటీషనర్**
మరియు
మందరపు మేరీ ఆన్ డిసౌజా అనే మందరపు రిషిక, W/o. నాగేంద్ర శివ శంకర్‌కుమార్, డోర్ నెంబర్: 2-11-4/7, నాగార్జున అపార్ట్‌మెంట్స్, వెంకట్ నగర్, కాకినాడ అర్బన్, కాకినాడ జిల్లా, పిన్: 533003. **-రెస్పాండెంటు**

పై నెంబరు పిటీషనుకు గాను రెస్పాండెంటు హాజరు నిమిత్తము మీకు ఎన్నిసార్లు కోర్టు నోటీసులు పంపినను మీరు ఉద్దేశ్యం పూర్వకముగా సదరు కోర్టు సమన్సు/ నోటీసులను త్రిప్పివేయుచున్నారు. కావున **ది. 08-04-2024 ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయముగా గాని, లేదా మీ తరపు అడ్వకేట్ గారి ద్వారా గాని శ్రీ పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు దావా/పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొన వలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షంగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది)

టి.వి.వి.రమణమూర్తి
అడ్వకేట్, దుప్పలపూడి
సెల్: 9652736367 (4)

మహారాజశ్రీ అదనపు జూనియర్ సివిల్ జడి వారి కోర్టు, పిఠాపురం

F.D.I.A. No. 2/2023 in **O.S. No. 65/2017**

బిట్వీన్:
ఈగల కృష్ణ **-పిటిషనరు**
మరియు
ఈగల నాగరాజు మరియు వగైరాలు **-రెస్పాండెంట్స్**

To:
R-3: మురుకుర్తి మంగ, భర్త: నాగరాజు, వయస్సు 44 సం॥లు, గృహిణి, డోర్ నెం. 3-106, అనంతపల్లి గ్రామం, సీతారామపేట కాలనీ, అంబేద్కర్ స్టాట్యూ లైను వీధి దగ్గర, వినాయక ఆర్చి, నల్లజర్ల మండలం, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా.

R-4: పక్కుర్తి నేరేళమ్మ, భర్త: శేషారావు, వయస్సు 42 సం॥లు, గృహిణి, డోరు నెం. 3-107, అనంతపల్లి గ్రామం, సీతారామపేట కాలనీ, అంబేద్కర్ స్టాట్యూ లైను వీధి దగ్గర, వినాయక ఆర్చి, నల్లజర్ల మండలం, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు ఫైనల్ డిక్రీ పిటిషన్‌లో 3వ మరియు 4వ రెస్పాండెంట్స్ అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 28-3-2024వ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై ఫైనల్ డిక్రీ పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

నక్కిన మల్లికార్జునరావు, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9848913888